క్లుప్తంగా

లక్ష తులసీ దళార్చన పూజలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట సెంటర్‌లో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసీ దళార్చన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మొజ్జాడ గురునాథం, కృష్ణస్వాములు తెలియజేశారు. కార్తీక మాసం సందర్భంగా ప్రారంభించిన పూజలు నెలరోజులు వరకు జరుగుతాయన్నారు. లక్ష తులసీ దళార్చనకు రూ.500 భక్తులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. తులసీ దళములు, ప్రసాదం దేవస్థానం వారు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి శ్రీవిష్ణు సహస్రనామ అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివరాల కోసం భక్తులు 90101 03948, 63047 97682 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికురాలిగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న నీలమ్మ మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి ఆస్పత్రి సిబ్బంది రూ.10 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ జయశ్రీ,, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏపీవీ రమణమూర్తిలు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: రాష్ట్ర ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగనన్న ప్రగతి పథం కార్యక్రమం గోడ పత్రికను ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద స్పీకర్ తమ్మినేని సీతారాం చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో జరిగిన మంచిని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ వింగ్ సెక్రటరీ శశిభూషణరావు, జాయింట్ సెక్రటరీ గురుగుబెల్లి గురు రామ్‌చరణ్, మండల యూత్ అధ్యక్షుడు ముత్త విజయ్, శివప్రసాద్, పడాల రమేష్, ఆవాల శేఖర్, సనపల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు .

సరుబుజ్జిలిలో స్పీకర్ పర్యటన నేడు

సరుబుజ్జిలి: మండలంలో స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం పర్యటించనున్నట్లు స్పీకర్ క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా డకపరవలస పంచాయతీలో ఉదయం 7.30 నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

కుంటిభద్రలో పంటకోత ప్రయోగం

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన గులివిందల బాలకృష్ణ ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన వరి పంటలో ఎంటీ ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం మంగళవారం చేశారు. స్వల్ప కాలిక వరి రకమైన ఎంటీయూ 1224 వరి రకంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. 5 మీటర్లు పొడువు, వెడల్పు మధ్యలో పంటకోత చేయగా 11.140 గ్రాములు దిగబడి వచ్చిందని తెలియజేశారు. ఈ లెక్క ప్రకారం ఎకరాకు సుమారు 22 బస్తాల దిగుబడి వస్తుందన్నారు. ఎటువంటి రసాయనాలు వినియోగించకుండా సాగు చేసినట్లు రైతు బాలకృష్ణ చెప్పారు. ప్రజలకు ఆరోగ్యవంతమైన పంట అందించాలనే సంకల్పముతో ప్రకృతి వ్యవసాయం చేశామన్నారు. కార్యక్రమములో వైఎస్సార్‌సీపీ నేత అగతమూడి నాగేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెంటయ్య, మహాలక్ష్మి, మొఖలింగం, గోవింద, మాధవి, శ్రీలత, చిన్న, దుర్గారావు, సోమేశ్వరరావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: రాపాకలో సంక్షేమ పథకాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పాతపట్నం: కొరసవాడలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: జొన్నవలసలో మా నమ్మకం నువ్వే జగనన్న పోస్టర్ ఆవిష్కరిస్తున్న చిరంజీవినాగ్

భవిష్యత్ బాగుండాలంటే...
సీఎం జగనే కావాలి



కొత్తూరు: గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు

రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామ సచివాలయాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు అవసరమో వివరించారు. ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన లబ్ధి తెలియజేశారు. మరోసారి జగన్‌కు మద్దతివ్వాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: మొనింగివారి వీధి సచివాలయం వద్ద పథకాలు వివరిస్తున్న దృశ్యం



సరుబుజ్జిలి: సింధువాడలో అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



బూర్జ: నీలాదేవిపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఎల్.ఎన్.పేట: బొర్రంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- మామిడివలసలో గడప గడపకూ మన ప్రభుత్వం

బూర్జ: రాష్ట్రంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని మామిడివలస గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో తీసుకొచ్చిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందిందన్నారు. అనంతరం స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనునిత్యం ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తి నాయుడు, తహసీల్దార్ ఎస్.రమణారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఎస్.ఉదయకుమార్, స్థానిక సర్పంచ్ కొబగాన ప్రభావతి, స్థానిక ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, సీనియర్ నాయకుడు సాకేటి శ్రీను, ఉప సర్పంచ్ బొల్లు సాంబమూర్తి, బొస్త లక్ష్మణ, కో–ఆప్షన్ సభ్యుడు గోవింద సాహు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వమిది



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: రాష్ట్రంలోని ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనునిత్యం మంచి చేస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గోకర్ణపురం సచివాలయం పరిధిలోని మొజ్జాడపేట, చినహంస గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లియోగి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రకు ఏర్పాట్లు పూర్తి

నరసన్నపేట: పట్టణంలో బుధవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మెయిన్ రోడ్డులో లక్ష్మీ టాకీస్ వద్ద బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య తదితరులు మంగళవారం పరిశీలించారు. సాధికార యాత్ర సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే మబగాం నుంచి బస్సు యాత్రతో పాటు బైక్ ర్యాలీ ఉంటుందని, దీంట్లో కార్యకర్తలు అందరూ క్రమశిక్షణగా పాల్గొవాలని కోరారు.



యాత్రపై నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న కృష్ణ చైతన్య

ట్రాఫిక్ ఆంక్షలు

బస్సుయాత్ర సందర్భంగా నరసన్నపేటలో బుధవారం ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సీఐ బూర ప్రసాదరావు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ టెక్కలి, కోటబొమ్మాళి, పాతపట్నం, సారవకోట, చల్లపేట వైపు నుంచి వచ్చే పెద్ద వాహనాలు, ఆటోలు జమ్ము కూడలి మీదుగా సత్యవరం జంక్షన్ వరకు వచ్చి టౌన్‌లోనికి రావాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పాతపట్నం, శ్రీముఖలింగం, టెక్కలి, పలాస వైపు వెళ్లే బస్సులు సత్యవరం కూడలి నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లాలని కోరారు. పోలాకి నుంచి వచ్చే పెద్ద వాహనాలు సంతపేట వద్ద నిలపాలని తెలిపారు. సభకు సత్యవరం కూడలి మీదుగా వచ్చే వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువు గట్టుపై ఉంచాలని తెలిపారు. పట్టణంలో ప్రజలు సహకరించాలని కోరారు.

గ్రామ సచివాలయాలతో సుపరిపాలన

పొందూరు: గ్రామ సచివాలయ వ్యవస్థతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కింతలిలో నూతన సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థతో అన్ని ప్రభుత్వ సేవలు గ్రామంలోనే లభిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, నాయకులు బాడాన సునీల్, గాడు నాగరాజు, వండాన వెంకట్రావు, సింగూరు సూర్యనారాయణ, తేజేశ్వరరావు, బొమ్మాళి గిరి, సూర ఆనందరావు, పైడిపెద్ది ప్రసాద్, పైడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయం ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బస్సు యాత్రను విజయవంతం చేయండి

జలుమూరు: నరసన్నపేటలో బుధవారం జరగనున్న సామాజిక బస్సు యాత్ర విజయవంతం చేయాలని ఎంపీపీ వాన గోపి పిలుపునిచ్చారు. మంగళవారం ఐకేపీ కార్యాయంలో సీఎఫ్, సీసీలు, స్వయం సంఘాల సభ్యులతో మాట్లాడారు.

మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న సభకు రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజుతో పాటు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తదితరులు హాజరవుతారని వెల్లడించారు. అన్నివర్గాల ప్రజలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బంతిపూల సాగుతో అదనపు ఆదాయం

ఎల్.ఎన్.పేట: బంతిపూలను సాగు చేయడం వలన రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని ఎల్.ఎన్.పేట ఉద్యాన అధికారి అయంతి అన్నారు. మండలంలోని పూశాం గ్రామంలో రైతు శివ్వాల రాజ్యలక్ష్మి సుమారు ఎకరా విస్తీర్ణంలో బంతి, చామంతి పూలను సాగు చేస్తున్నారు. దీంతో ఆమె పూలసాగును మంగళవారం పరిశీలించారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, సాగునీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు చేయడం వలన అదనపు ఆదాయం వస్తుందన్నారు. పూలసాగుపై రైతులు ఆసక్తి చూపి ముందుకొస్తే తగిన సూచనలు, సలహాలతో పాటు ప్రభుత్వ రాయితీ పథకాలను అందజేస్తామన్నారు. ఆమెతో పాటు గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ తమ్మినేని విమల ఉన్నారు.



పూలసాగును పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి అయంతి

రైతు భరోసా కేంద్రాల్లో విక్రయించాలి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని లక్ష్మీనర్సుపేట పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో దళారులను నమ్మవద్దని సూచించారు. ధాన్యం ధర గతేడాది కంటే ఈ ఏడాది ప్రభుత్వం పెంచిందన్నారు.

80 కిలోల సాధారణ రకం (కామన్) ధాన్యం బస్తా రూ.1,746, గ్రేడ్ ఏ రకం రూ.1,762 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తేమ, పాల్లు గింజలు, మట్టి లేకుండా ధాన్యం సిద్ధం చేసుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సారవకోట: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పీవో హెచ్‌కే కామాక్షి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై మంగళవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం వలన శారీరక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఆమెతో పాటు ఐసీపీఎస్ కో–ఆర్డినేటర్ జనార్ధనరావు, సూపర్‌వైజర్లు సుజాత, సీతారత్నం, సుమలత, పద్మావతిలు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కామాక్షి

రుచికరమైన భోజనం అందించాలి

సరుబుజ్జిలి: పాఠశాలల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు సూచించారు. పాఠశాలలకు కొత్తగా మంజూరైన వంట పాత్రలను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్, ఎంఈవోలు డి.బాలరాజు, కె.శ్రీనివాసరావు, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ పైడి మురళీకృష్ణ, సీఎంఆర్టీలు చిన్నారావు, చిరంజీవి, రామినాయుడు, రోహిణి తదితరులు పాల్గొన్నారు.



వంట పాత్రలు అందజేస్తున్న దృశ్యం

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

కొత్తూరు: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వాహనాల్లో 19 పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఎస్ఐ మహ్మద్ అజాద్ తన సిబ్బందితో పట్టుకున్నారు. పశువులను విజయనగరం జిల్లా కొత్తవలస గోశాలకు సంరక్షణార్థం పంపించినట్లు చెప్పారు. తరలిస్తున్న వాహనాలను సీజ్ చేశామన్నారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న కడుము గ్రామానికి చెందిన వాహన డ్రైవర్లు కోన ఉమామహేశ్వరరావు, దేవరంకి నరేంద్ర, వాహన యజమానులు గొబ్బలి గోపాలరావు, బూరవెల్లి షణ్ముఖరావులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పారిశుద్ధ్య పనులు

సరుబుజ్జిలి: మండలంలోని డకరవలస గ్రామంలో సర్పంచ్ సురవరపు తిరుపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కార్మికులతో కాలువల్లో పూడికలు తీయించారు. రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈగలు, దోమలు చేరకుండా క్లోరినేషన్ చేశారు.



పొందూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ రేగిడి లక్ష్మి తదితరులు



ఎల్.ఎన్.పేట: విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



పాతపట్నం: సెంటెన్స్ అన్స్ పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు

ఘనంగా బాలల దినోత్సవం



కొత్తూరు: సిరుసువాడ ఎంపీపీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



బూర్జ: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



హిరమండలం: గొట్టా పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సారవకోట: కిడిమి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: నెహ్రూ విగ్రహానికి అంజలి ఘటిస్తున్న అధ్యాపకులు



పాతపట్నం: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ తదితరులు



ఆమదాలవలస: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొడ్డేపల్లి సత్యవతి తదితరులు



కొత్తూరు: వసపలోని కేజీబీవీలో బాలల హక్కులు కోసం వివరిస్తున్న జగన్నాథం